రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 17, 2014

# రాహుల్ విషయంలో కాంగ్రెస్ మనోస్థైర్యాన్ని కోల్పోయింది

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిని ప్రకటించరాదని నిర్ణయించింది. అయినప్పటికీ శ్రీ రాహుల్ గాంధీ దాని ప్రచారసారధిగా వ్యవహరిస్తారు. పారంపర్యంగా నాయకత్వం వహిస్తున్న కుటుంబం యొక్క ప్రజాకర్షణ శక్తి తగ్గుతున్నదని తెలుస్తున్నది. గత 25 ఏండ్లలో, గాంధీ అన్నవారు ఎవరూ మన దేశ ప్రధానిగా వ్యవహరించలేదు. నిజానికి భారత దేశం మారుతున్నది. గాంధీలు పార్టీని మాత్రం నిర్వహించగలరు, దేశాన్ని కాదు. 2004లో పిరికితనం ఆ కుటుంబాన్ని వంశ పారంపర్యానికి దూరం చేసింది. ఓటమిని ఎదుర్కోవలసి వస్తుండడంతో, 2014లో రాహుల్ గాంధిని ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిగా ప్రకటించడానికి వారు సుముఖంగా లేకపోవడానికి కారణం.

ముందు అలా చేయాలన్నది వారి అభిమతం కాదు. ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిని సరైన సమయంలో ప్రకటిస్తామని డిసెంబరు 2013లో శ్రీమతి సోనియా గాంధి ప్రకటించింది. ఇటీవల జరిగిన పత్రికా సమావేశంలో, ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు శ్రీ రాహుల్ గాంధి రాబోవు ప్రధాని అన్నట్టు యోగ్యతాపత్రం ఇచ్చారు. అయితే ఇప్పుడు ఆ పార్టీ మనోస్థైర్యాన్ని ఎందుకు కోల్పోయింది? కాంగ్రెస్ ఎదురుదెబ్బలను ఎదుర్కొని పోరాడేందుకు కావలసిన మనోబలాన్ని కోల్పోయింది. ఇది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మొట్టమొదటి సారిగా వెలుగులోకి వచ్చింది. శ్రీ రాహుల్ గాంధి ప్రసంగించిన ఒక సమావేశానికి ప్రజలు రాకపోవడంతో, మిగిలిన నాయకులు ఎవరూ ఢిల్లీలో మరో సమావేశంలో ప్రసంగించడానికి ముందుకు రాలేదు. పిరికిదనం ఇప్పుడు ఇంకా బాగా కనిపిస్తున్నది. ఉన్న ఒక్క అస్త్రాన్ని ప్రతికూల రాజకీయ పరిస్థితుల్లో ఎందుకు వినియోగించాలి. ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొనేందుకు

మనోబలం లేదు. ఎన్నికల అంచనాల ప్రకారం నరేంద్ర మోడీకి, రాహుల్ గాంధికి మధ్య చాలా వ్యత్యాసం ఉన్నందున అటువంటి పోలికను తప్పించుకోవచ్చు. కాంగ్రెస్ ఇప్పుడే రాజకీయ పరిస్థితులను ఆలస్యంగానయినా సరిగ్గా అంచనా వేసినట్టు ఉన్నది.  ప్రభుత్వం ఏర్పాటుచేసే సూచన లేనప్పుడు, రాహుల్ గాంధిని ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిగా ఎందుకు ప్రకటించాలి!

ప్రధాన మంత్రిగారు గాంభీర్యాన్ని ప్రదర్శించారు.   2014లో విజయం రాహుల్ గాంధీనే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ లేక్కలో ఓటమిని కూడా ఆయన ఖాతాలోనే వేస్తారా? నాకు సందేహమే. గాంధీలు ఎటువంటి తప్పిదమూ చేయరు అన్న సూత్రం ప్రకారం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది. వారు ఎన్నటికీ ఓడరు. పార్టీ మాత్రమే ఓడుతుంది. సలహాదారులు మాత్రమే వారికి తప్పుడు సలహాలు ఇస్తారు. గాంధీలు పార్టీలో ఎవరికీ జవాబు చెప్పాల్సిన అవసరంలేదు. చివరుకి వాళ్ళే ఆ పార్టీ గనుక.

✵✵✵✵✵